GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

**విశాఖపట్నం**

---

# ఫార్మశీ వృత్తి నిపుణులకు మేనేజ్‌మెంట్ నైపుణ్యత

# గీతం ఫార్మాఫెస్ట్ లో ప్రో వైస్ ఛాన్సలర్

ఫార్మశీ రంగంలో వృత్తి నిపుణులకు మేనేజ్‌మెంట్ సైపుణ్యాన్ని జోడించడం ద్వారా రానున్న కాలంలో అవకాశాలు మెరుగు పడతాయని గీతం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ఆద్వర్యంలో శనివారం తేది 24-2-2018 న జరిగిన ఫార్మా ఫెస్ట్‌ను ఆయిన ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు.విశాఖ లో ఫార్మాసిటీ ద్వారా యువతకు ఉజ్వలభవిష్యత్తు ఉందన్నారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్,లారస్ ల్యాబ్ వంటి సంస్థలు గీతంలో అనుబంధాన్ని కలిగే ఉన్నాయన్నారు. దివిస్ ల్యాబ్ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎమ్.ఎస్.ఎన్.రావు మాట్లాడుతూ ఫార్మశీ రంగంలో వృత్తి నిపుణత తో పాటు విలువలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ డైరక్టర్ డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో 20 వేల ఔషధ పరిశ్రమలు ఉన్నాయని,వీటిలో 200 కంపెనీలు ఎఫ్‌డిఏ ఆనుమతులు కలిగి ఉన్నాయన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి ఔషధి రంగంలో చేపడుతున్న అద్యాయినాలను వివరించారు

ఆకట్టుకున్న సాంస్కృతిక ఉత్సవం

ఈ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఔషధ పరిశ్రమ రంగంలో వస్తున్న మార్పులపై క్విజ్ పోటీలను, పరిశోధనల పట్ల ఆసక్తిని పెంచే పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను, చర్చాగోష్ఠిలను నిర్వహించారు.ముగింపు సధస్సు కు గీతం రిజిస్ట్రార్ ఎమ్.పోతరాజు ముఖ్యఅతిధిగా హజరై విద్యార్థులను అభినందించారు. సాయంత్రం విశ్వవిద్యాలయం ఆవరణలోని బాలయోగి కళా ప్రాంగణంలో జరిగిన సాంస్కృతిక వేడుకలలో గీతం ఫార్మశీ విద్యార్థులు శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలతో, బృందగానాలతో అలరించారు. ప్రముఖ చలనచిత్ర గాయని మాలవిక,గాయకుడు ధనుంజయి ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తాను పాడిన తెలుగు చలన చిత్రాలలోని గీతాలను ఆలపించి విద్యార్థులను ఉర్రూతలూగించారు.

**తేది: 24-2-2018,** — ఎన్.వి.నరసింహం

**విశాఖపట్నం.** — పత్రికా సంబంధాల అధికారి